సామాజిక దృక్పథం కలిగి ఉండాలి

ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుల సమావేశంలో వక్తల ఉద్ఘాటన -4లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 18, నవంబరు 2024 | 8 పేజీలు

రెచ్చిపోతున్న...

బియ్యం మాఫియా



రైస్‌మిల్లును ఏర్పాటు చేసుకొని కల్తీ

ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా

పౌరసరఫరాల శాఖ మంత్రికి ఫిర్యాదు

చౌక బియ్యానికి పాలీష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎక్కడ చూసినా..కుప్పలు కుప్పలుగాపేదల బియ్యం. కేంద్ర, రాష్ట్రాలకు ఏడాదికి రూ.11వేల కోట్లు ఖర్చు. 80% నల్లబజారుకే..ఏటా రూ.8,833 కోట్ల విలువైన బియ్యం తరలింపు. ఆ మొత్తమంతా దళారులు, కొందరు మిల్లర్లు, అధికారుల జేబుల్లోకే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కిలో రేషన్ బియ్యానికి రూ.43 చొప్పున ఖర్చు చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న కార్డుదారులం దరికీ ప్రతినెలా 2.14 లక్షల టన్నుల బియ్యం పంపిణీ చేయడానికి రూ.920 కోట్లకు పైగా వెచ్చిస్తున్నాయి. అయితే ఇందులో 20% మాత్రమే పేదల నోటికి అందుతోంది. రూ.736 కోట్ల విలువైన 1.71 టన్నుల బియ్యం పక్క దారి పడుతోందన్న ఆరోపణ లు బలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు ఖర్చు పెట్టే 11వేల కోట్లలో రూ.8,833 కోట్ల విలువైన బియ్యం నల్లబజారుకు తరలు తోంది. పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్లలో బియ్యం మాఫియా రాజ్యమేలుతోంది. మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి పట్టణంలోని ప్రకాశ్‌నగర్ కాలనీ సమీపంలో రైస్‌మిల్లును ఏర్పాటు చేసుకొని చౌకబియ్యాన్ని పాలీష్ పట్టి కర్ణాటక రాష్ట్ర రాజధాని -2లో

మా భూమిలో నిర్మాణాలను

తొలగించండి

మదనపల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద మాజీ సైనికుల ధర్నా

వార్త-2లో

మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గాలిచంద్రచే

జెండా ఆవిష్కరణ

వార్త-8లో

నీటి కుంటలను తలపిస్తున్న

జాతీయ రహదారి

అవస్థలు పడుతున్న ప్రజలు, వాహనదారులు

పట్టని హైవే, టోల్ ప్లాజా అధికారులు

వార్త-7లో

కార్తీకంలో కొలువుదీరిన..

సిద్ధలింగేశ్వరుడు

నేడు మూడో కార్తీక సోమవారం

విశాలాంధ్ర-పులివెందుల: కార్తీకమాసం అనగానే శైవక్షేత్రాలల్లో గుర్తుకువచ్చే వాటిలో సిద్ధలింగేశ్వరస్వామి ఆలయం ఒకటి.పులివెందుల మండలం కనంపల్లి సమీపంలో నామాలగుండు వద్ద వెలసిన సిద్ధలింగేశ్వరస్వామికి కార్తీక శోభ సంతరించుకుంది. అటు ఇటు వైపు ఎత్తైన పర్వత శ్రేణుల, ఈ రెండింటికి పారే వాగు ప్రవాహం. ప్రకతి సోయగాల నడుమ నామాలగుండు సిద్ధలింగేశ్వరస్వామి ఆలయం చారిత్రక సజీవ సాక్ష్యాలతో భక్తులను అలరిస్తోంది. ప్రాచీనకాలం నుంచి సిద్ధలింగేశ్వరుడు భక్తుల నుంచి పూజలందుకున్నాడు.

ఆలయ చరిత్ర: పులివెందులకు 8 కిలోమీటర్ల దూరం లో ఉన్న కనంపల్లె గ్రామ సమీపంలో ప్రకృతి అందాల నుడమ పాలకొండలోయలో ఈ ఆలయం వెలిసింది. భక్తులు కొంగు బంగారంగా కొలిచే సిద్ధలింగేశ్వరస్వామి యుగ యుగాలుగా భక్తుల కోర్కెలను సిద్ధింపజేయడంలో ప్రసిద్ధి నొందియున్నారు. దేవాలయమున్న పాలకొండనే మలయ పప కొండగా పిలువబడటంతో మల్లేశ్వరునిగా కూడా ఈ దేవుడు ఆరాధింపబడుతున్నాడు. నామాలగుండు -2లో

భూకబ్జాను అడ్డుకున్నారని...

తండ్రి,కొడుకులపై దాడి

వార్త-3లో

ఒకరు వైకుంఠం..

మరొకరు కైలాసం

చూపిస్తున్నారు

టిడిపి, వైసీపీల తీరుపై తులసిరెడ్డి ఆగ్రహం

వార్త-8లో

చౌకదుకాణాల పెంపునకు ప్రతిపాదనలు

6 దుకాణాలు పెరిగే అవకాశం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అవసరం ఉన్న చోట రేషన్ దుకాణాల సంఖ్య పెంచాలని సంకల్పించింది. ఈ మేరకు మండలంలో 6 చౌక దుకాణాలు పెరిగే అవకాశం ఉంది. ఆ మేరకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదికను పంపారు. వైకాపా హయాంలో ఇంటికే సరుకులు అందిస్తామని ఎండీయూ వ్యవస్థను ప్రవేశపెట్టినా ప్రభుత్వానికి ఆర్థిక భారం తప్ప కార్డుదారులకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శలు వెలువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎండీయూ వ్యవస్థకు స్వస్తి పలికి డీలర్ల వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎర్రగుంట్ల మండలంలో 37 చౌకదుకాణాలు ఉండగా ఇందులో ఎర్రగుంట్ల పురపాలికలో 12 ఉన్నాయి. పట్టణంలో ఒక దుకాణం పెరగనుండగా పోట్లదుర్తిలో ప్రస్తుతం 2 దుకాణాలు ఉన్నాయి. ఇదే గ్రామంలో మరో 2, చిలమకూరులో 2కు గాను మరో 2 పెరిగే వీలుంది. కలమల్లలో ప్రస్తుతం ఒక దుకాణం ఉండగా మరొకటి పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు కొత్తగా 6 చౌకదుకాణాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు.

సాయినాథున్ని దర్శించుకున్న సుగవాసి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రం లోని సాయి నగర్ లో వెలసిన సద్గురు సాయినాథ మందిరం 25వ వార్షికోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాల సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

యూత్‌కాంగ్రెస్ జోనల్ ఇన్‌చార్జ్‌గా విజయ్ కమార్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : యూత్ కాంగ్రెస్ జోనల్ ఇన్చార్జిగా మూర తోటి విజయ్ కుమార్‌ను ఐవైసీ ప్రెసిడెంట్, నేషనల్ ఇన్చార్జి ఉదయ్ భాను చిబ్, కృష్ణ అల్లవారు, ఐవైసీ సెక్రెటరీ మమత నాగిరెడ్డి, ఏపీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు లు నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ, జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతికి, పిసిసి ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మూర తోటి విజయ్ కుమార్ ను విజయ జ్యోతి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవి ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధి కృషి చేసి, త్వరలో జరగబోవు జోనల్ సంబంధించిన అన్ని నియోజకవర్గాలలో పార్టీ కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుశీల్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మా భూమిలో నిర్మాణాలను తొలగించండి

తహశీల్దారు కార్యాలయం వద్ద మాజీ సైనికుల ధర్నా

విశాలాంధ్ర- మదనపల్లె : ఆక్రమణలో ఉన్న మాజీ సైనికుల భూమిలో నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం మాజీ సైనికులు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మదనపల్లె డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మదనపల్లె మండలం, బండమీద కమ్మపల్లి గ్రామం, సర్వే నెం. 8/1లో అమ్మచెరువు మిట్టవద్ద ఉన్న 3 ఎకరాల నీటివనరులతో ఉన్న భూమి చట్టప్రకారం నిషేధిత భూమి. ఇందులో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదంటూ మదనపల్లె డివిజన్ లోని 142 మాజీ సైనికులకు, 1995 లో ప్రభుత్వం ట్రూసీ పట్టాలు ఇచ్చింది. ఈ భూమిలో వున్న చెట్ల ఫలసాయం మాత్రమే అనుభవించు కోవచ్చు. అయితే మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, 2016 లో ఇంద్రసేన రాజు అనే మాజీ సైనికుని పేరుతో నకిలీ పట్టా సృష్టించారు. తదనంతరం సదరు భూమిని దొమ్మలపాటి రమేష్ పేరున, భార్య సరళ పేరున రిజిస్టర్ చేసుకొన్నారు.

దీనిపై మాజీ సైనికులు ఏడాదిన్నర క్రితం మంగళగిరి లోని సీసీఎల్ఏ కోర్టుకు వెళ్లారు. పరిశీలించిన కోర్టు నకిలీ పట్టా సృష్టించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, నిర్మాణాలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. అయినా రెవెన్యూ స్పందించక పోవడంతో అక్రమ నిర్మాణాలు ఆగలేదని వాపోయారు. కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆక్రమణలను తొలగించి మాజీ సైనికులకు భూమిని అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సైనికులు భాస్కర్ రెడ్డి, వెంకటస్వామి, నాగరాజ, ఎంవి రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్

విశాలాంధ్ర- అట్లూరు: బద్వేల్ పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బద్వేల్ పట్టణ వాసి పరిటాల వెంకటసుబ్బయ్య గారికి, ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కేవీ సుబ్బారావు విచ్చేసి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని అనంతరం ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల పరిటాల వెంకట సుబ్బయ్యను ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు మరియుఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకుడు రితీష్ రెడ్డి సహకారంతో ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పదవి పరిటాల వెంకటసుబ్బయ్యను ఎంపిక చేసి సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు,రితీష్ కుమార్ రెడ్డికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వెనకబడిన నిరుపేద ఆర్యవైశ్యులు అనేకమంది ఉన్నారని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా నిరుపేద ఆర్యవైశ్యులకు స్వయం ఉపాధి కొరకు ప్రత్యేక నిధుల సమీకరణకు అభి వృద్ధికి పాటుపడుతానని ఈ ప్రాంతంలో ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఇక్కడ నెలకొన్న సమస్యలను ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య తెలియజేశారు ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య వారి చేతులమీదుగా వాసవి దీక్ష మాల ధారణ ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు, గుబ్బ వెంకటసుబ్బయ్య, వినోద్, సుదర్శన్ తదుపరులు పాల్గొన్నారు.

అలరించిన కవి సమ్మేళనం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవల నాల్గవ రోజున ఉదయం బహుభాష కవి సమ్మేళనంను నిర్వహించడం జరిగి నది. ఈ కార్యక్రమముకు సభాధ్యక్షులు గా లయన్ కె.చిన్నపరెడ్డి వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమములో చిన్నపరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుగుచున్న వారోత్సవాల్లో కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తూ కవులను ప్రోత్సహిస్తున్న గ్రంథాలయ సంస్థ అధికారులను అభిందనలు తెలియజేయడం జరిగినది. ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా యస్.సి సంక్షేమ అధికారి డాక్టర్ వల్లూరు బ్రాహ్మయ్య మాట్లాడుతూ గ్రంథాలయాల విశిష్టతను కొనియాడారు. ఆత్మీయ అతిధి మోరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల మనిషిలోని భావాలకు ఉహలకు అక్షర రూపం ఇచ్చి కవులుగా, రచయితలుగా సాహితీవేత్తలుగా తీర్చుదిద్దుతున్నయి అని తెలియజేసారు. అనంతరం కవులు తెలుగు, ఉర్దూ భాషలలో తమ కవితల ను వినిపించడం జరిగింది. కవితల్లో గ్రంథాలయాల విశిష్టత తెలియజేసే కవితలతోపాటు అన్నింటికంటే మానవత్వం మిన్న అంటూ తెలుగు, ఉర్దూ గజల్స్ తమ కవితల రూపంలో చెప్పడం జరిగింది. ఈ కార్య క్రమంకు హాజరైన సభికుల హృద యాలను గెలు చుకో వడం జరిగినది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్ అమీరుద్దీన్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాల జరిగిన అభివృద్ధిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమ ములో కవులు కొండూరు జనార్దన రాజు, డా. యం. పార్వతి, కొత్తపల్లి రామాంజనేయులు మహబూబ్ యూసఫ్ జియా, లయన్ కల్లూరు బాల యల్లారెడ్డి, లయన్ టి.యన్. గౌరీ శంకర్, అతుల్లా అక్తర్, యస్. మధు బాబు, డాక్టర్ అనుగురు చంద్ర శేకర్ రెడ్డి, మక్బూల్ అహమ్మద్ మక్బూల్, యం. సుబ్బారెడ్డి, పి.వి. కొండారెడ్డి, సత్తార్ ఫైజి, ఖలీల్ ఖాన్ ఖలీల్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎలిశెట్టి పవన్, అసిస్టెంట్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబి, లైబ్రేరియన్స్, నవాబ్ జాన్, సుబ్రమణ్యం, సురేష్, జేమ్స్ గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాసా చార్, మనోహర్, సుబమ్మ, రామ్ ప్రతాప్, రమణ, శేకర్ రెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

...బియ్యంమాఫియా

(మొదటి పేజీ తరువాయి) అయిన బెంగుళూరుతో పాటు ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు వ్యక్తి గత పదేళ్లగా ఈ వ్యాపారాన్ని ప్రొద్దుటూరులో కొన సాగిస్తూ రెండేళ్ల క్రితం ఎర్రగుంట్లకు తన మకామును మార్చినట్లు సమాచారం. దళారులు సేకరించే బియ్యాన్ని ఈ వ్యక్తి కొనుగోలు చేసి వాటికి పాలిష్‌పట్టడంతో పాటు నాణ్యమైన బియ్యంలో కల్తీ కూడా చేస్తు న్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ వ్యాపారి సంబందిత ప్రభుత్వ శాఖల బాధ్యులకు ప్రతినెలా కొంత మొత్తాన్ని ముట్టజెబుతు న్నట్లు తెలిసింది. ఈ వ్యాపారికి చెందిన బియ్యం బస్తాలు పలుమార్లు పట్టుబడినప్ప టికీ కఠిన చర్యలు లేకపోవడంతో తన కార్యకలాపాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న ట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. సరుకు రవాణాకు వీలుగా రెండు వాహనా లను సైతం ఏర్పాటు చేసుకున్నట్లు సమాచా రం. ఇదిలా ఉండగా తన కార్యకలాపాలు బయటి ప్రపంచానికి కనిపించకుండా రైస్‌మిల్లు చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడను నిర్మించుకొని నిలువెత్తు గేట్లను అమర్చుకోవ డం కొసమెరుపు. ఈ గేట్లు బయటి వ్యక్తులకు తాళాలతో దర్శనం ఇచ్చేలా ఏర్పాట్లు చేయడం విశేషం. ఇక్కడ కొనసాగు తున్న బియ్యం మాఫియా వ్యవహారంపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫిర్యాదుచేయాలని పలువురు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని జిల్లా సర్వోన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లనున్నారు.

..సిద్దలింగేశ్వరుడు

(మొదటి పేజీ తరువాయి) దగ్గర నుండి వందమెట్లు ఎక్కిన తర్వాత సిద్దలింగేశ్వర స్వామి దర్శనమిస్తాడు. దేవాలయ పైభాగమున శిలాపేటు నుంచి ఆకాశగంగ అను పేరుతో నిత్యం నీటిధార శివాలయంపైబడి నందీశ్వరుని నోటిద్వారా కొలనులో పడుతుంది. ఆ కొలనులోని నీటిని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. సంతానంలేని వారు, రోగ పీడుతులు, కుటుంబ సౌఖ్యమును ఆశించేవారు, ఇష్టార సిద్ది కోసం ఈ నీటిని సేవిస్తారు. ఈ నీటిని సేవించిన సమస్త పాపాలు పోతాయని తదనంతరం శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. దేవాలయంపై భాగంలో తేనెటీగలు ఉన్నాయి. పరిశుభ్రంగా రానివారిని అవి బాధిస్తాయని పెద్దలు చెబుతున్నారు. భక్తులు స్నానమాచరించేందుకు ఎల్లవేళలా దక్షిణ భాగం నుంచి ఉత్తర భాగం వైపు నీరు ప్రవహిస్తు ఉంటుంది. ఇక్కడే పార్వతమ్మ గుడి, నవగ్రహ మండపం, నాగప్రతిష్ట మండపాలు ఉన్నాయి. ఆంజనేయస్వామి గుడి, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలు కూడా ఉన్నాయి. ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ఆలయం కార్తీకమాసంలోనూ అలాగే శివరాత్రి పర్వదినం రోజున భక్తులు విశేష సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు.

కార్తీకమాసోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

కార్తీక మాసోత్సవాలకు సంబంధించి భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త పాలెం లక్ష్మినారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శివకేశవులకు అబేదం పాటించే మాసమే కార్తీకమాసం అన్నారు. ఈ మాసంలో అర్చనలు, అభిషేకాలు, స్నానాలు వంటి పుణ్యకార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటాయన్నారు. శివాలయాలు, విష్ణు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయన్నారు.

రామ్మూర్తినాయుడు మృతిపై మంచూరు దిగ్భ్రాంతి

విశాలాంధ్ర –అట్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుగా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషాద సమయం లో నారా రోహిత్‌కు, నారాగిరీష్ కు దేవుడు మనోధైర్యం ప్రసాదిం చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్ కు ఈ దుఃఖాన్ని అధిగమించే శక్తిని భగవంతుడు ఇవ్వాలని వారు ఆకాంక్షించారు.

వైభవంగా అయ్యప్ప అంబలం పూజ

విశాలాంధ్ర–సుండుపల్లి : మండల కేంద్రంలోని విరూపాక్షాలయంలో అంబలం పూజ సందర్భంగా ఆలయాలు రంగురం గుల విద్యుత్ దీపాలంకరణలతో నూతన ఉత్సాహాన్ని పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది శివాలయం ఆవరణంలో దీక్షలో ఉన్నటువంటి శ్రీ అయ్యప్ప మాలదారులు,శ్రీ వెంకటేశ్వర స్వామి గోవింద మాలదారులు సంయుక్తంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ, స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు దీక్ష మాలధారులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అంబు లం పూజను అయ్యప్ప మాలధారణ గురుస్వామి నాగరాజ కలశ పూజచేశారు. ఈ ప్రత్యేకమైన పూజను తిలకించేందుకు పెద్ద ఎత్తున హాజరై అంబలం పూజలో అయ్యప్ప స్వామిని దర్శించు కున్నారు అభిషేకాన్ని తిలకించారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేశారు,

ప్రాంతీయ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) ఏఐటీయూసీ అనుబంధ ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటైంది. ప్రాంతీయ అధ్యక్షులు ఎస్.నూన్ బాష, కార్యదర్శిగా ఓబులేసు ఎన్నికయ్యారు. సమావేశానికి రాము అధ్యక్షత వహిం చారు. ఏఐటీయూసీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన పలువురు ఉద్యోగులకు రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరసింహ, ప్రాంతీయ కోశాధికారి వంశీ, ఉపాధ్యక్షులుగా జమాల్‌బాష ఎన్నిక కాగా కార్యక్రమంలో కాంట్రాక్టు యూనియన్ నాయకులు సాంబ శివారెడ్డి,శివన్న, దస్తగిరి, శివరామ్, బాదుల్లా రెడ్డి పాల్గొన్నారు.

విజయవంతంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర–సిద్దవటం : మండలంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు తెలియజేశారు. సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోలీస్ బెటాలియన్ వద్ద ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మండల పరిధిలో పలు గ్రామాల్లో విజయవంతంగా జరుగుతుందని సభ్యత్వ నమోదు నియోజకవర్గ స్థాయిలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ రావడం సంతోషకరమని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని అమరావతి అభివృద్ధిలో దూసుకుపోతుందని గత వైసిపి ప్రభుత్వం లో మూడు రాజధానులు అని చెప్పి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

భూకబ్జాను అడ్డుకున్నారని...

తండ్రి, కొడుకులపై దాడి

విశాలాంధ్ర– మదనపల్లె :భూ కబ్జాను అడ్డుకున్న తండ్రి కొడుకులు, కోడళ్ల పై ప్రత్యర్థులు ఇనుప రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. ఈ సంఘటన ఆదివారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. సీఐ రాజారెడ్డి కథనం మేరకు.. బి. కొత్తకోట మండలం, కాండ్లమడుగు క్రాస్, కోటా ఊరులో కురబలకోట మండలం, సింగన్నగారిపల్లెకు చెందిన రైతు రామచంద్ర కు 549 సర్వే నెంబర్ లో రెండెకరాల భూమి ఉంది. ఎకరా భూమిలో ఉలవలు సాగు చేసాడు. మరో ఎకరా భూమిని దుక్కి దున్నేందుకు కుటుంబ సభ్యులతో భూమి వద్దకు వెళ్ళాడు. భూమిని చదును చేసుకుంటూ, కంచె వేస్తుండగా ఆ భూమిపై కన్నేసిన స్థానికులు టి.నారా యణ, కృష్ణప్ప, నాగరాజా, వెంకటేష్, సుధాకర్ లు అక్కడికి వెళ్ళి సదరు భూమి తమదని, దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు యత్నించారు. భూ యజమాని రామచంద్ర, కుమారులు భాస్కర్, భువనేశ్వరి దంపతులు, వేణుగోపాల్, లక్ష్మీదేవి దంపతులు వారి కబ్జాను అడ్డుకున్నారు. ఆగ్రహించిన నారాయణ, కృష్ణప్ప వర్గీయులు ఇనుప రాడ్లు, కర్రలతో తండ్రి కొడుకులు, కోడళ్లపై విచక్షణ రహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. దాడిలో తీవ్రంగా గాయ పడిన బాధితులు మదనపల్లి జిల్లా ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందిస్తు న్నారు. సీఐ ఆదేశాలతో పోలీసులు బాధితులను విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రామ్మూర్తినాయుడుకి ఘన నివాళి

విశాలాంధ్ర –రాజంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం రాజంపేట పట్టణ కేంద్రంలోని డి ఆర్ ఎల్ వద్ద ఉన్నటువంటి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు చంద్రగిరి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నప్పుడు,కడప టిడిపి ప్రధాన కార్యదర్శిగా హైదరాబాదులో సమావేశాల్లో కలిసినప్పుడు ఆయనతో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ముఖ్యమంత్రి సోదరుడుగా ఉంటూ పరిపాలనలో ఎక్కడ జోక్యం చేసుకోకుండా చంద్రగిరి అభివృద్ధికే పనిచేసిన వ్యక్తి నారా రామ్మూర్తి నాయుడు అన్నారు. అంతేకాకుండా నారా చంద్రబాబు నాయుడు సోదరుడుగా నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన గొప్ప నాయకుడు అన్నారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా ఎదిగి చంద్రగిరి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకోవడం జరిగిందన్నారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరపున నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి రమణ, రవి నాయుడు, నాగినేని నాగేశ్వర్ నాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన మద్యం షాపు ప్రారంభం

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని నంది పల్లె సమీపంలో నూతనంగా మద్యం షాపును ప్రారంభించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం పాలసీతో టెండర్లకు ఆహ్వానం పలకగా, ఆసక్తిగల అభ్యర్థులు టెండర్లు వేయటంజరిగింది. అయితే టెండర్లు వేసిన అభ్యర్థులను లాటరీ విధానంద్వారా ఎంపిక చేయటం జరిగింది. అయితే, బి. మఠం మండలంలోని రెండు షాపులకు టెండర్లు వేయగా, షాపునెం 122 గల మద్యం దుకాణాన్ని చిలమల నారాయణ దక్కించు కోవడంతో, మండలంలోని మరొక షాపును పూజ శివయాదవ్ టెండర్ ద్వారా దక్కించుకున్నారు. అందులో భాగంగానే యన్ గొల్లపల్లిలో ఇవాళ దుకాణాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల టీడీపీఅధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, ఎల్లటూరి సాంబశివారెడ్డి, పూజ శివయాదవ్, చిలమల నారాయణ యాదవ్ నాగయ్య యాదవ్, సుధాకర్ యాదవ్, నంది పల్లె కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లిలో వెల్లివిరిసిన మత సామరస్యం



విశాలాంధ్ర–మదనపల్లె: ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్త దాన సేవలు,ఆకలితో ఉన్న వారి కోసం మదన పల్లి, గుర్రంకొండ ప్రాంతాల్లో ఫుడ్ బ్యాంక్ సేవలు, అమ్మాయిల కోసం సానిటరీ ప్యాడ్ బ్యాంక్ సేవలు, క్యాన్సర్ బాధితులకు హెయిర్ డోనేషన్, ఆఖరి చూపు కోసం ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ బాక్స్ వంటి సేవా కార్యక్రమాలతో పలువురికి ఆదర్శంగా సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ గత 10ఏళ్ల కాలం నుండి హిందు, ముస్లిం, క్రిస్టియన్ సోదరుల మత సామరస్యం తో సోదర భావాన్ని పెంపొందిస్తూ పవిత్ర అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. ఆదివారం జ్ఞానోద యా హై స్కూల్ నందు అయ్యప్ప స్వామి భక్తులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యం లో భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మొదలు అయ్యప్ప స్వామి చిత్ర పటానికి పూజ నిర్వహించి, హారతి ఇచ్చి కార్యక్రమం లో పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులకు హెల్పింగ్ మైండ్స్ బృందం అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు అబూ బక్కర్ సిద్దిక్, సభ్యులు కిరణ్,ఆబిద్, మొఖద్దర్, ముఫీ,హనీఫ్, సమీర్, పవన్, సాయి దీపక్, రాహుల్,బావజాన్, తదితరులు పాల్గొన్నారు.

జెన్‌కో విజిలెన్స్ సీఐగా నారాయణయాదవ్

విశాలాంధ్ర– యర్రగుంట్ల : ఏపీ జెన్‌కో ఆర్టీపీపీ, కడప జిల్లా విజిలెన్స్ సీఐగా ఆదివారం నారా యణయాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్, 3టౌన్, కడప రెడ్యాండల్‌లో సీఐగా పనిచేశారు.

టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర–రామాపురం : రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు రామాపురం మండలం కసి రెడ్డి గారి పల్లి గ్రామంలో ఆదివారం ఆ గ్రామ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెన్నా నదిలో మృతదేహం లభ్యం

విశాలాంధ్ర–సిద్దవటం : సిద్దవటం మండలం, పెన్నా నది, లింగంపల్లి గ్రామ శివార్లలో నీటి ఒడ్డున ఆదివారం ఓ వ్యక్తి మృతదేహం నీటిపై తేలాడుతూ కనిపించింది. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమా చారం అందించారు. సమాచారం తెలుసు కున్న సిద్దవటం పోలీసులు లింగంపల్లి పెన్నా నదికి చేరుకొని నీటిలోతేలుతున్న మృత దేహాన్ని బయటకి తీశారు. మృతదేహాన్ని అన్ని కోణాల్లో పరిశీలించి విచారణ చేపట్టారు. పుష్పగిరి క్షేత్రం పెన్నా నదిలో గత రెండు రోజుల క్రితం గణేష్(27) అనే వ్యక్తి గల్లంతై నీటిలో కొట్టుకుపోయాడని ఈ విషయంపై కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రోషన్, వల్లూరు పోలీసులు గజ ఈతగాలను సాయంతో గల్లంతైన గణేష్ ఆచూకీ కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ గణేష్ యొక్క ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఈ విషయాన్ని సంబంధిత స్టేషనులకు మిస్సింగ్ అయినట్లు సమాచారం అందించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఆదివారం సిద్దవటం మండలం లింగంపల్లి పెన్నా నది వద్ద మృతదేహం లభ్యమయింది. సిద్దవటం పోలీసు సిబ్బంది వల్లూరుపోలీస్ సిబ్బంది మిస్సింగ్ అయిన గణేష్ బంధువులు లింగంపల్లి గ్రామం పెన్నా నది దగ్గరికి చేరుకొని నీటిలో కొట్టుకొని వచ్చిన వ్యక్తి యొక్క డెడ్ బాడీ శవాన్ని గణేష్ మృతదేహంగా గుర్తించినారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు ప్రైవేట్ అంబులెన్స్ లో తరలించడం జరిగినది. ఈ విషయంపై వల్లూరు పోలీసులు కేసు దర్యా చేస్తున్నట్టు పోలీసులు తెలియజేశారు.

కార్తీక మాస వనమహోత్సవంలో నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అమెరికా లోని చార్లెట్‌లో కార్తీక మాసం వన మహోత్సవం సందర్భంగా పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారుని అక్కడి ఎన్నారై తెలుగువారు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ఉన్న మన తెలుగు ప్రజలు కార్తీక మాస వన మహోత్సవం కార్యక్రమం భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ప్రకారం తెలుగుదనం ఉట్టిపడేలా ఇక్కడి తెలుగు ప్రజలు కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని స్వచ్ఛం దంగా వంటలు వారే చేస్తూ వచ్చిన వందలాది మందికి సేవాభావంతో పనిచేయడం కమిటీ సభ్యులు వచ్చిన వారిని పలకరిస్తూ కార్తిక మాస వన మహోత్సవ కార్యక్ర మం విజయవంతంగా జరగడం జరిగింది. రాబోయే రోజుల్లో కూడా ఇంతకంటే ఘనంగా మన తెలుగు వారు తెలుగు సంప్రదాయ ప్రకారం బాగా చేయాలని భారతీయ సంప్రదాయాలను భావితరాల వారు కూడా మరచిపోకుండా మన వాళ్లు విదేశాల్లో ఎక్కడ ఉన్నా ఇటువంటి కార్యక్రమాలు జరుపుకోవాలని నేను మీ అందరితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు భారతీయునిగా చాలా గర్వంగా ఉంది అని అన్నారు.

విలేకరి శేషారెడ్డికి కాంగ్రెస్ నేతల పరామర్శ

విశాలాంధ్ర - పులివెందుల: సీనియర్ పాత్రికేయులు శేషారెడ్డిని పీసీసీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి, పులివెందుల మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి లు పరామర్శించారు. ఇటీవల శేషారెడ్డికి కంటి చూపు మందగించడంతో ప్రొద్దుటూరు లో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆరోగ్యం కుదుట పడడంతో శేషారెడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్నారు. ఈ క్రమంలో ఆదివారం శ్రీనివాస్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి లు ఇంటి వద్దకు వెళ్లి శేషారెడ్డిని పరామర్శించారు. అలాగే ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. పాత్రికేయుల విషయంలో తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని శేషారెడ్డికి భరోసా ఇచ్చినట్లు ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర -వేంపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో క్రీడా రంగం నిర్లక్ష్యా నికి గురవుతోందని ఏఐసీపీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శించారు. మానవ జీవితం లో క్రీడలు ఒక అంతర్భాగమని తెలిపారు. చక్రాయపేట మండలం ,గండి గురుకుల పాఠశాలలో ఈ నెల 14,15,16 తేదీలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు వైభవంగా జరిగాయి. ఈ పోటీల విజేతల కు ఆయన ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడు తూ క్రీడల వలన అందం, ఆకర్షణ, ఆనందం, ఆరోగ్యం, ఆయుస్సు పెరుగు తాయన్నారు. రానురాను దేశంలో క్రీడలకు ప్రాధాన్యత తగ్గిపోయిందని ,పారిస్ ఒలింపిక్స్ పథకాల సంఖ్య ఇందుకు ఉదాహరణ అన్నారు.. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనీ తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద్ర బాబు, కర్నూల్ డి.సి.ఓ. శ్రీదేవి, చిత్తూర్ డి.సి.ఓ పద్మజ ,అనంత పురం డి.సి.ఓ ఉదయ శ్రీ, సత్యవతమ్మ, ఆర్వ్యోలీ భాస్కరరెడ్డి, రామాంజనేయరెడ్డి, నీలకంటేశ్వర రావు, రామయ్య, ఆంజనేయులు, ఎల్లా రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,అయిచర్ రమణ, నాగరాజు పాల్గొన్నారు.

సామాజిక దృక్పథం కలిగి ఉండాలి

ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుల సమావేశంలో వ్యక్తల ఉద్ఘాటన

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మాజీ నాయకులు ఏ రంగంలో ఉన్నా సామాజిక దృక్పథం కలిగి ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు గాలిచంద్ర, డి. సుబ్బరాయుడు పిలుపు నిచ్చారు. ఆదివారం వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ పూర్వ నాయకుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లా డుతూ విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో క్రియాశీలక పాత్ర పోషించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యారంగ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు కృషి చేశారన్నారు. విద్యార్థి దశ దాటిన తర్వాత ఉద్యోగ,వ్యాపార, వ్యవసాయ, రాజకీయ ఇతర రంగాలలో స్థిరపడ్డారని వారు ఏ రంగంలో ఉన్నా ఎక్కడ పని చేస్తూన్న సామాజిక దృక్పథం కలిగి ఉండాలని కోరారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు. రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం మత విద్వేషాలు నూరి పోస్తున్నారని మతతత్వ గొడవలు పెట్టి ఆ మంటల్లో రాజకీయ ప్రయోజనాలను కాపాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా మత రాజకీయాలు, దేవుడి చుట్టూ రాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని మత రాజకీయాల ముసుగులో కార్పొరేట్ లకు దేశ సంపదను కట్టబెడుతున్నారన్నారు. పేదరికం, నిరుద్యోగం తోపాటు ధరల పెరుగుదల దేశంలో ఉన్న ప్రతి పౌరుడు అనుభవిస్తున్నారన్నా రు.దేశంలో హిందువులు ఎక్కువ ఉన్నారు కాబట్టి బిజెపి హిందుత్వాన్ని మోస్తున్న ట్టు నటిస్తుందే తప్ప బిజెపి రాజకీయ విధానాలతో ఎక్కువ గా నష్టపోయేది హిందు వులే అని వారు తేల్చి చెప్పారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఎక్కడ ఉన్నా దేశ సమగ్రత సమైక్యత కోసం, కుల, మత తత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేయాల న్నారు. అవినీతి అక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నా యని ఎవరికి తోచిన స్థాయిలో వారు వాటికి వ్యతిరేకంగా నిలబడి సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పి.మహేష్, పి.మదన్మో హన్ రెడ్డి, రవిరాజు, ఎస్.వెంకట సుబ్బయ్య, ఎన్. వెంకట శివ, ఎం. విజయ్ కుమార్, ఎంవి సుబ్బా రెడ్డి, శివరాం, మాల్లెల భాస్కర్, పి భాస్కర్, కే బ్రహ్మానంద రెడ్డి, కె. మల్లికార్జున రెడ్డి, పెంచలయ్య, ఈశ్వరయ్య, మద్దిలేటి, రమణ, పి. చంద్రశేఖర్, వి. వీరశేఖర్, జి. వేణుగోపాల్, ఓబులేసు, కెసిబాదుల్లా, రమేష్ బాబు, ఎన్. నరసింహులు, సిఆర్‌వి ప్రసాద్, సిద్దిగాల శ్రీనివాసులు, శివరామకృష్ణదేవ రా, కృష్ణ చైతన్య, రెడ్డి, వెంకట్రాం, బ్రహ్మం, ప్రసాదు, నాగేశ్వరావు, రాజశేఖర్, శివ మారుతి రెడ్డి, వలరాజు, శివశంకర్, అరుణ్, తేజ, చంద్ర, పీటర్, లీల, నారాయణ, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

మానవతా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే మానవత ధ్యేయమని మానవత వ్యవస్థాపకులు రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగానే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయచోటికి చెందిన వెంకటేశ్వర మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ కొనంపేటలో నూతనంగా నిర్మించిన ధన్వి నారాయణ హాస్పిటల్ వారు ఎంతో సహృదయంతో రోగులకు సేవలు అందించారాని కొనియాడారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ యాదవ్, చైర్మెన్ బాల సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షుడు ఎస్.ఎం.డి.షఫీ నాయక్‌లు మాట్లాడుతూ మానవత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచితంగా బాడీ ఫ్రీజర్లను, శాంతిరథాన్ని, పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కల్పించడం, బహుమతులను ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్.ఎం.డి.షఫీ నాయక్, జిల్లా కన్వీనర్ శివయ్య, చైతన్య రెడ్డి, రామాంజ నేయులు, రవిశంకర్, రాము డు, గోపాల్, సాయిచరణ్, రమణారావు పాల్గొన్నారు.

పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలి

విశాలాంధ్ర -అట్లూరు: పేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్ల నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు ఈనెల 18వ తేదీన సోమవారం గోకవరం మండలంలోని అన్ని గ్రామ వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించే కార్యక్రమం జరుగుతుందని గోపవరం సిపిఐ మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, బి కే యం యు నాయకులు ఓబులేసు తెలిపారు. గోకవరం మండలంలోని రేకలకుంట, ఎస్ రామాపురం, బుచ్చనపల్లి, సంద్రపల్లె, రాచాయపేట, బెడ్స్ పల్లి, బేతాయపల్లి, కొత్త ఓబులం గ్రామాలలో ఆదివారం పర్యటించి విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాల తో పాటు నిరుపేద కుటుంబాలకు మూడు ఎకరాలు చొప్పున ప్రభుత్వ భూమిని ఇవ్వాలని అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి దాదాపు 5 నెలలు రావచ్చుగా ఇళ్ల స్థలాల గురించి మాట్లాడటం లేదని తక్షణమే పేదలకు ఇళ్ల స్థలాలు భూములు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి గూడూర్ పెంచలయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం ఎస్టీ ఎస్సీ గిరిజన నాయకులు మల్లీ కొండయ్య సుబ్బరాయుడు వెంకటేష్ పాల్గొన్నారు.

గంబూసియా చేపలతో దోమల నియంత్రణ

విశాలాంధ్ర-పులివెందుల: గంబూసియా చేపల ద్వారా దోమల నియంత్రణ సాధ్యమని డాక్టర్ శాంతకుమార్ తెలిపారు. పులివెందుల అర్బన్ పరిధిలోని రోటరీ పురం బ్రిడ్జి దగ్గర దోమల నియంత్రణ కొరకు దోమ లార్వాను ఆహారంగా తీసుకునే గంబూసియా చేప పిల్లలను బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు, జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామన్నారు. గంబూసియా చేపలకు ఆకలి ఎక్కువని కొంచెం పెద్దవి అయిన తరువాత రోజుకు సుమారుగా 150కి పైగా దోమల లార్వాలను తింటాయని దీంతో దోమల వృద్ధిని కట్టడి చేయవచ్చునన్నారు. ఆడ చేప 7 సెం.మీ. మగ చేప 4 సెం.మీ.ఉంటుంది. పిల్ల చేపలు 8 నుంచి 9 మి.మీ. వరకు ఉంటాయని ఈ చేపలు నీటిలో వేగంగా కదులుతూ నీటిపై ఉండే జ్వరాలకు కారణమైన దోమల లార్వాను హరింపజేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త మేరీ పద్మజ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదుతో అనేక ప్రయోజనాలు

విశాలాంధ్ర - ఖాజీపేట: తెదేపా సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని ఐటీడీపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి తెలిపారు. కేవలం వంద రూపాయల ఖర్చుతో రెండు సంవత్సరాలు పాటు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా కొనసాగుతుం దని తెలిపారు.టిడిపి కార్యకర్తలు ప్రమాద బారిన పడిన కుటుం బాలకు చేయూత నివ్వడానికే సభ్యత్వ నమోదు కార్యక్రమని టిడిపి నాయకులు దాసరి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం రావులపల్లె పంచాయితీలోని పాటిమీదపల్లె లో దాసరి శ్రీనివాసులు, ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, బత్తల శివ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు చేయించు కున్న వారికి అనేక ప్రయోజనాలు కలవన్నారు. ప్రధానంగా ప్రమాదంలో మృతి చెందితే రూ.5 లక్షలు సంక్షేమ నిధి ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

న్యాయవాది నాగప్రసాద్ ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది ఆర్.నాగప్రసాద్ ఆదివారం అకస్మాత్తుగా తుది శ్వాస విడిచారు. సౌమ్యులు, నీతి -నిజాయితీగల న్యాయ వాదిగా ఆయన గుర్తింపు పొందారు. సాయి నగర్ లోని వారి స్వగృహం వద్ద ఆయన అభిమానులు పెద్ద ఎత్తున బారులు తీరి ఆయనకు నివాళులు అర్పించారు. కలకడ మండలంలోని నడిమిచెర్ల గ్రామంలో సోమవారం ఆయనకు అంతిమ క్రియలు నిర్వహించనున్నట్లు ఆయన తనయుడు ఆర్.రెడ్డి ప్రవీణ్ తెలిపారు.

సోలార్ విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉమ్మడి వైయస్సార్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులు సూర్య ఘర్ పథకంపై విద్యుత్ వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారని రైల్వే కోడూరు సబ్ డివిజన్ ఏడిఇ ఎం భాస్కర్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులు,పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, రైల్వే గేట్లు,డివైడర్లు, అపార్ట్మెంట్స్ వద్ద సోలార్ విద్యుత్ ను ఉపయోగిస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ పథకం ద్వారా కోట్లాది కుటుంబాల వారు వినియోగిస్తున్నారన్నారు.సోలార్ విద్యుత్ పథకం ద్వారా అనేక కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చడమే కా కుండా కేంద్ర ప్రభుత్వం రాయితీలు అందించి ప్రోత్సాహిస్తుందన్నారు. స్థానిక విద్యుత్ అధికారుల అమోదంతో ఆయా గృహాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.భవనంపై భాగంలో 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ ప్యానల్స్ అమర్చుతామన్నారు.వాడే విద్యుత్ మీటర్ స్థానంలో నెట్ మీటర్ ఏర్పాటు చేసి దీని ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి వినియోగం లెక్కిస్తామన్నారు.ఈ పద్ధతి వినియోగం ద్వారా లబ్ధిదారులకు అనేక ఉపయోగాలు లబిస్తాయన్నారు.

ఏడువేలకు పైగా టీడీపీ సభ్యత్వాలు నమోదు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచన మేరకు లక్కిరెడ్డిపల్లె మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 2024-26 సంవత్సరాలకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. యనమల మదన్ మోహన్ మండలంలోని పలు గ్రామాలలో గ్రామ నాయకులు సహకారంతో ప్రతి పల్లెలో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వం వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ ప్రజల చేత స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేశారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో లక్కిరెడ్డిపల్లి మండలంలో 7వేల పైగా సభ్యత్వాలు నమోదు చేసి మొదటి స్థానంలో ఉన్నారు. ప్రతి ఒక్కరి చేత సభ్యత్వాలు నమోదు చేసి తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో పటిష్టం చేయాలని పలు గ్రామాల్లో గ్రామ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫి నాయక్, హేమంత్, మక్బూద్, ముక్తార్ అహ్మద్, మల్లికార్జున, మూగి వెంకటరమణ, బోనాల ధన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చినుకు పడితే జలమయం

- గుంతల మయమైన ప్రధాన రహదారి
- నిద్రావస్థలో రోడ్లు భవనాల శాఖ

విశాలాంధ్ర- సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం,, కడప ప్రధాన రహదారికొద్దిపాటి వర్షానికిరోడ్లు జలమయం కావడంతో అటు ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతల మయం కావడంతో చినుకు పడితే రహదారి చెరువుకుంటల దర్శనమిస్తున్నాయి కొద్దిపాటి వర్షానికి రహదారి నందు వర్షపు నీరు ప్రవహిస్త దంతో అటు ప్రజలకు వాహనదారులకు విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తాయి గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రహదారుల మరమ్మత్తులకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడిందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు. దిగువపేట వద్ద ఉన్న కల్వర్టు పూర్తిగా దెబ్బ తినడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కడప, బద్వేల్ ప్రధాన రహదారి పెట్రోల్ బంకు సమీపాన రహదారి పూర్తిగా దెబ్బతిని ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరు రహదారిపై ఉండడంతో ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వ వైద్యశాల కూత వేటు దూరంలో రహదారి దెబ్బ తినడంతో వైద్యశాలకు వచ్చే పేషెంట్లకు 108 వాహనానికి ఇబ్బంది తప్పడం లేదు. ఇప్పటికైనా నిద్ర అవస్థలో ఉన్న రోడ్లు భవనాల శాఖ అధికారులు తక్షణమే స్పందించి దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని అటు ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు. ఆర్ అండ్ బి ఏ ఈ గంగిరెడ్డిని వివరణ కోరగా వర్షాలు తగ్గిన వెంటనే, సిద్ధవటం ప్రధాన రహదారి దెబ్బతిన్న ప్రాంతంలో మెయింటినెన్స్ వర్క్ క్రింద రోడ్డు పనులు చేపడతామని దెబ్బతిన్న కల్వర్టు యుద్ధ ప్రాథమిక దిశగా పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జ్యోతి, వెంకటాయపల్లె రహదారి40 లక్షల రూపాయలతో రోడ్డు పనులు చేస్తామని ఆయన అన్నారు.

‘యువ ఉత్సవ్’లో విజేతలు వీరే..

బహుమతులు ప్రదానం చేసిన వి.సి. కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : జిల్లా పేరును రాష్ట్ర స్థాయి తో పాటు జాతీయ స్థాయి తో నిలబెట్టాలని యోగి వేమన యూనివర్సిటీ వీసి కృష్ణా రెడ్డి హితవు పలికారు వై వి యూ లో జరిగిన జిల్లా స్థాయి యువ ఉత్సవా లలో పాల్గొని తమ ప్రతిభను నిరూపిం చుకొని గెలుపొందిన విజేతలను ఉద్దేశించి ఆయన అన్నారు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యం లో జరిగిన యువ ఉత్సవ్ లో (ఇండియా ఏ2047) అనే అంశం పై పెయింటింగ్ విభాగంలో మొదటి బహు మతిగా దేవదాసు రెండవ బహుమతిగా ముత్యం మూడవ బహుమతిగా పునీత్ కవితవ్యం విభాగంలో మొదటి బహుమతి గా పూజిత రెడ్డి ,రెండవ బహుమతిగా శివ నాగేశ్వరి మూడవ బహుమతి గా అంజలి దేవి,మొబైల్ ఫొటోగ్రఫీ విభాగంలో మొదటి బహుమతిగా మనోజ్ రెండవ బహుమతిగా రసీద్ మూడవ బహుమతిగా సైఫ్ ,డిక్లేమసిన్ విభాగంలో శ్రీ హర్షిత రెండవ బహుమతి గా మొహమ్మద్ కౌసర్ మూడవ బహుమతిగా నారాయణ, సైన్స్ ఎగ్జిబిషన్ మేళా లో మొదటి బహుమతి గా హేమంత్ కుమార్ టీం, రెండవ బహుమతి గా మొహమ్మద్ ఖైఫ్ టీం, మూడవ బహుమతిగా మహేష్ వర్ధన్ టీం నిలిచారు. కల్చరల్ ఫెస్టివల్ లో మొదటి బహుమతిగా ప్రొద్దుటూరు కు చెందిన నటరాజ కళా క్షేత్రం మిత్రవింద బృందం, రెండవ బహుమతి గా ట్రిపుల్ ఐటికి చెందిన ఇండియన్ ఆర్ట్ అకాడమీ బృందం, మూడవ బహుమతిగా కర్రసాము కత్తి సాము జయ చంద్ర బృందం గెలుపొందారు. పోటీల విజేతలకు నగదు బహుమతులు మెమెంటోలు, సర్టిఫికెట్ లు ప్రదానం చేసారు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో యువ అధికారి మణికంఠ యన్ యస్ యస్ కోఆర్డినేటర్ వెంట్రామిరెడ్డి, ప్రొఫెసర్ విజయ భారతి , న్యాయ నిర్ణ నేతలు నిర్ణేతలు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా నుంచి సుమారు 700 మంది యువత నెహ్రూ యువ కేంద్రం, వై వి యు యన్. యస్. యస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆలయం అభివృద్ధికి ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్ర మైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల కోసం భక్తులు స్థానిక గ్రామ ప్రజలు సూచనలు సలహాలు అందించేందుకు ఆలయ పరిధిలో ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయ డం జరిగిందని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రజల భక్తుల సూచనలు సలహాలు అందించేందుకు ప్రత్యేకంగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా తమ సూచనలు సలహాలు ఫిర్యాదు ద్వారా తెలియజేయచ్చని ఆయన తెలిపారు.

ఆధారాలున్నా.. ఆచూకీ దొరకడం లేదు.!

గత నెల 21వ తేదీన 15 తులాలు బంగారం, 1.5 లక్షలు నగదు చోరీ

మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలో గత నెల 21వ తేదీన కొత్త బస్టాండ్ వద్ద గల ఐడిబిఐ బ్యాంకులో తాకట్టులో ఉన్న బంగారు విడిపించుకునేందుకు వెళ్లిన నూనెవారి పల్లెకు చెందిన శ్రీనివాసులు 15 తులాలు బంగారంతో పాటు రూ 1.5 లక్షలు నగదు చోరీ జరిగిందని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు దుండగులను ఇప్పటివరకు పట్టుకోక పోవడంతో బాధితుడు శ్రీనివాసులు పాత్రికేయులను ఆశ్రయించి తన గోడు వెల్లబోసుకున్నాడు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత నెల 21వ తేదీన జరిగిన దొంగతనంకు సంబంధించి తాను పోలీసులను ఆశ్రయించి కేసు నమోదు చేయడం జరిగిందని, సీసీ ఫుటేజీ ఆధారంగా దొంగలు రాజంపేట నుంచి తిరుపతి పట్టణంలోని అంకుర ఆసుపత్రి వరకు వెళ్లినట్లు వారిని గుర్తించడం జరిగిందని తెలిపారు. అయినా.. దొంగలను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని, పోలీస్ స్టేషన్ కు వెళితే పోలీసులు తనను హేళనగా మాట్లాడు తున్నారని ఆవేదన చెందారు. జరిగిన దొంగతనం వలన తమ కుటుంబంలో జరగాల్సిన శుభకా ర్యం కూడా ఆగిపో యిందని, పోలీసులు నిర్లక్ష్యం వీడి పోయిన బంగారు, నగదును రికవరీ చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. పట్టణ సీఐ వివరణ: ఈ విషయమై పట్టణ సీఐ ఎల్లంరాజును విశాలాంధ్ర చరవాణిలో వివరణ కోరగా ఇద్దరు కానిస్టేబుల్స్ ద్వారా బాధితుడిని వెంటబెట్టుకొని అన్ని కోణాలలో విచారణ చేయడం జరుగుతుందన్నారు. సీసీ ఫుటేజీలో ఐడెంటిఫికేషన్ కానందువలన డంపు లోకేషన్ ఏర్పాటు చేసి వెరిఫై చేస్తున్నామన్నారు. క్లూ వచ్చిన వెంటనే వీలైనంత త్వరగా నిందితులను అరెస్టు చేసి రికవరీ చేస్తామన్నారు. విలువైన ఆభరణాలను వెంట తీసుకొని వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.

అభివృద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యం : నల్లారి రియాజ్

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు నియోజకవర్గ అభివృద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యమని పీలేరు ముస్లిమ్స్ మైనార్టీ టిడిపి నాయకుడు నల్లారి రియాజ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్య మంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో పీలేరు నియోజకవర్గాన్ని దశాదిశాల అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు తర్వాత జరిగిన పరిస్థితుల ప్రభావాల వలన అధికారంలోకి వైసిపి ప్రభుత్వం వచ్చి రాష్ట్రం అతలాకుతలంగా ఏర్పడ డమే కాకుండా రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీసింది అని తెలిపారు ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని పీలేరు నియోజకవర్గ ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించారాని పేర్కొన్నారు అలాగే అసెంబ్లీలో పీలేరు ఎమ్మెల్యే ప్రజా సమస్యలను లేవనత్తు, పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, కలికిరి, వాల్మీకిపురం ఆసుపత్రులలో డయాలసిస్ ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరామని తెలిపారు.పీలేరు నియో జకవర్గాన్ని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభిరుద్దితో పాటు, సష్ణమం పరుగులు పెడుతుందన్నారు. నల్లారి కుటుంబం తమ రాజకీయ చరిత్రలో ఎన్నో సంక్షమాలు, అభిరుద్ది కార్యక్రమాలు చేశారని నల్లారి రియాజ్ పేర్కొన్నారు.అందుకే తమ ఇంటి పేరును నల్లారి గా మార్చుకొని నల్లారి రియాజ్ గా ఉంటు నల్లారి కుటుంబనికి నమ్మిన బంటుగా ఉన్నామని తెలిపారు.

పీలేరులో గ్రంథాయ ఉద్యమ కారుల సంస్మరణ సభ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు గ్రంథాల యంలో గ్రంథాయ ఉద్యమ కారుల సంస్మరణ సభ నిర్వహించినట్లు పీలేరు గ్రంధాలయ అధికారి అమరనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 75 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులు రంగనాధన్ ని అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోన జడ్పీ హైస్కూల్ హెచ్ఎం చెంగల్రాయులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం రావడానికి ప్రముఖ కారణం గ్రంథాలయాలు దానికి కృషి సల్పినటువంటి గ్రంథాలయం ఉద్యమకారులు ఎస్ఆర్ రంగనాథం ,పాతూరు నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, మాడపాటి హనుమంతరావు వీరు చేసిన సేవలు అమోఘం అపూర్వం వారు గ్రంథాలయాభివృద్ధికి చేసినటువంటి సేవలు వెలకట్టలేనిదని పేర్కొన్నారు.స్థానిక జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి కూడా గ్రంథాలయానికి వచ్చే పుస్తకాలు చదవాలని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి అమరనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో గ్రంధాలయ ఉద్యమకారులు చేసినటువంటి సేవలు భారతీయులందరినీ కూడా ఒక చైతన్యాన్ని తీసుకువచ్చింది అని చెప్పొచ్చు అన్నారు.పీలేరు పట్టణ స్థానిక పుస్తక వ్యాపార యజమానులు లోక సంజీవయ్య, లోక అమరనాథ్ శాఖా గ్రంధాలయానికి ఎస్ఎల్వి బుక్షాప్ యజమానులు లోక సంజీవయ్య, లోక అమరనాథ్. సుమారు రూ.15,000 కాంపిటీషన్ పుస్తకాలను విరాళంగా అందజేశారు. ఆదివారం స్థానిక గ్రంధాలయం లో ముఖ్య అతిథిలు స్థానిక ఉపాధ్యాయులు నరసింహులు. వారోత్సవాల సందర్భంగా పిల్లలకు రకరకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు నరసింహులు గ్రంధాలయాధికారి అమరనాథ్ స్కూల్ బీడీసీ. పి.మంజుల పాల్గొన్నారు.

నారా రామ్మూర్తి నాయుడుకు నివాళులు అర్పించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేవం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మృతి బాధాకరం అని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, తెలుగుదేశం పార్టీలో మంచి నాయకునిగా ఎదిగిన ఆయన మరణం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్యాంపుకు ఎంపికైన ప్రొద్దుటూరు విద్యార్థి



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్సీఈ ఆర్టి, ఎన్సీఎస్ఎం(నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజిఎంస్) మరియు విజ్ఞాన భారతి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పరీక్ష విధ్యార్ధి విజ్ఞాన మంథన్(వీవీఎం) 2024-2025లో కడప జిల్లా నుండి ప్రొద్దుటూరు తఖ్వా హైస్కూల్లో 8వ తరగతి చదువుచున్న ఖురేషి సుమయ్య షాకీర్ జిల్లా ప్రధమ ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయి క్యాంప్కు ఎన్నిక అయ్యారు. రాష్ట్ర స్థాయి క్యాంపుకు ఎన్నిక అయిన విధ్యార్ధిని కడప జిల్లా వీవీఎం కోఆర్డినేటర్ రామిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, తఖ్వా స్కూల్ కరస్పాండెంట్ డా.మహమ్మద్ షాకీర్ ఖురేషి, హెడ్ మినిస్ట్రీస్ శిరీష, వీవీఎం సెల్ కోఆర్డినేటర్ జయభారత్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విధ్యార్ధులు అభినందించారు.

కవిత్వాన్ని ఆస్వాధిస్తే ఆ మాధుర్యమే వేరు

బీటీ కళాశాల విశ్రాంత కరస్పాండెంట్ వై.ఎస్.మునిరత్నం

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

విశాలాంధ్ర- మదనపల్లె :కవిత్వంలోని మాధుర్యం ఆస్వాదిస్తేనే తెలుస్తుందని బీటీ కళాశాల విశ్రాంత కరస్పాండెంట్ వై.ఎస్. మునిరత్నం అన్నారు.ఆదివారం 57వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కవులు చుక్కానిలాంటి వారని, కవిత్వంలోని మాధుర్యం ఆస్వాదిస్తేనే తెలుస్తుందన్నారు. అనంతరం మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు కవితలు చదవడం, వినటం పట్ల ఎంతో ఆసక్తి ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి హాజరవడం జరిగిందన్నారు. అనంతరం జ్ఞానోదయ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీరోజు పుస్తకంలో 10 పేజీలు చదివితే జ్ఞానంతో ప్రతి వ్యక్తి జీవితం మారుతుందన్నారు. ఇక్కడున్న వారందరూ పుస్తకపతనం పట్ల ఆసక్తి ఉన్నవారేనన్నారు. ఆఖర్లో టి.ఎస్.ఏ కృష్ణ మూర్తి సులోపక్యనం కథ చదివి ఆకట్టుకున్నారు. అదేవిధంగా కవులు హసీనా బేగం, వి.వి.ప్రసాద్, వి.వి. నాగరాజ, ప్రసాద్ శర్మ, యుగంధర అచారి, కుమారస్వామి, వాసు దేవ రావు, ప్రొఫెసర్ బి.శ్రీనివాసులు, హేమలత, నాగభూషణం, జి.రామ్మోహన్ నాయుడు, గాయత్రి దేవి, వాసా కృష్ణమూర్తి, రాఘవేంద్రరావు, మునిరత్నం తమ కవి తలను చదివి వినిపించారు. జ్ఞానోదయ పాఠ శాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలైన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులు, రచయితలకు గ్రంథాలయం తరపున శాలువా, పుస్తకాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానోదయ పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది శిరీష, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బురదచల్లే ప్రయత్నం కాదు.. అవినీతిని నిరూపించండి : రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జగనన్నా కాలనీలలో ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని కేవలం బురదచల్లే ప్రయత్నం మానుకొని జరిగిన అవినీతి నిరూపించే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆదివారం నాడు వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహా రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఇళ్లులేని నిరుపేదలు 23వేల మందికి జగనన్నా కాలనీలో ఇళ్ల స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపడ్తుంటే ఆయా ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని మాట్లాడటం ఎంతవరకు సమంజసం అన్నారు. బొల్లవరం జగనన్నా కాలనీలో 10,467మందికి, రామేశ్వరంలో 7,467 మందికి, మీనాపురంలో 4909 మందికి స్థలం కేటాయించడమే కాకుండా ఇళ్ల నిర్మాణానికి లక్షా 80వేలు ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణాలు చేపడ్తుంటే స్థలం కొనుగోలులో, ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని మాట్లాడటం వింతగా ఉందన్నారు. స్థలం కొనుగోలు చేసింది కలెక్టర్, అయితే అందులో అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారుల వద్ద నుండి రికార్డులు తెచ్చుకొని పరిశీలించండి అవినీతి జరిగిందని నిరూపించండి మాపై బురదజల్లడం తప్ప మరొకటి కాదన్నారు. అభివృద్ధి పరుగులు తీస్తున్నదంటున్నారు ప్రభుత్వం ఏర్పడి 5నెలలలో ఏ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చారో తెలపాలన్నారు. మా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నారు తప్ప కొత్తవి అభివృద్ధి పనులు చేపట్టడం లేదన్నారు. ఆర్టీసి బస్టాండు మా హయాంలో జరిగిందన్నారు. అలాగే రామేశ్వరం ఆర్టీపీపీ హై లెవెల్ బ్రిడ్జి, కూరగాయల మార్కెట్టు, రిలయన్స్ పెట్రోల్ బంక్ సర్కిల్ నుండి ఎర్రగుంట్ల రోడ్డు వాసవి సర్కిల్ వరకు రూ.5కోట్లతో రోడ్డు వెడల్పు, అలాగే ఇంజనీరింగ్ కళాశాల భవణ నిర్మాణాలు మా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రాచమల్లు పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందదన్నారు. పథకాలే సక్రమంగా అమలు చేయలేని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తుందనుకోవడం కల్ల అన్నారు. ఈ సమావేశంలో పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నే సత్యం, ముని వంశీధర్ రెడ్డి, పోసా భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మృత్యుంజయ హోమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో 19వ తేదిన మంగళవారం ఆరుద్ర నక్షత్రం కనుక ఉదయం 7:00గంటలకు మృత్యుంజయ హెూమం జరుగుతుందని ఆలయ ఈఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఈ హెూమములు చేయించుకొని స్వామి, అమ్మవార్ల అనుగ్రహం పొందాలని, ఈ హెూమాలు చేయించుకోవాలని అనుకున్న వారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ సేవలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర- పీలేరు : వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 164 సేవా కార్యక్రమాల్లో ను ప్రథమ స్థానంలో ఉందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్.ఎస్ నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య కళ్యాణ మండపం పీలేరు నందు అట్టహాసంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్.ఎస్నాగభూషణ, అబ్జర్వర్గా శ్రీనివాస రావు కార్యక్రమానికి సోమిశెట్టి సురేష్ బాబు గవర్నర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సోమిశెట్టి సురేష్ బాబు ఆర్యవైశ్య కళ్యాణమండపంనకు 100 కుర్చీలు అందజేశారు. సీడ్ బాల్స్ను తయారుచేసి చెట్లను పెంచే కార్యక్రమంలో విజయాన్ని సాధించినందుకుగాను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుండి 16 కుట్టుమిషన్లు వచ్చాయి. ఈ డిస్టిక్ నుండి 2024వ సంవత్సరంలో సేవా కార్యక్రమాలకు గాను రూ.36, 87,247-00 వినియోగించారని గవర్నర్ తెలియజేశారు. డిస్టిక్ మొత్తంలో వాసవి క్లబ్ గ్రేటర్ పీలేరు, వాసవి కపుల్స్ క్లబ్ 164 సేవా కార్యక్రమాలను చేసి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఈసి ఆఫీసర్స్ ముల్లంగి విజయ్ కుమార్ ఇస్స నాగలక్ష్మి వెలవలూరి వెంకటేష్, ఐపీసీ రమ్య రమేష్, తేజ యశస్వి గుప్తా, వైస్ గవర్నర్స్ పామిడి నాగరాజా, క్యాబినెట్ సెక్రటరీ పులిరాజా ఆనంద్ క్యాబినెట్ ట్రెజరర్ ఆమూరి మహీధర్ రీజన్ చైర్ పర్సన్స్ పామిడి జయచంద్ర ఓఆర్ నాగేంద్ర పి బాలాజీ జోన్ చైర్పర్సన్ జూటూరు అరవింద్ బాబు నరేంద్ర సకల రమేష్, రీజన్ సెక్రెటరీ గ్రంధి నరసింహులు డిస్టిక్ ఆఫీసర్స్ సకలహరి భరత్ పిఆర్ఓ పూనా ప్రభాకర్ చెట్టి, తులసి, 24 క్లబ్ ప్రెసిడెంట్సు, సెక్రటరీ,ట్రెజరర్లు, సభ్యులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో జిరాఫీ చెస్ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం ప్రొద్దుటూరు ప్రధమ శ్రేణి గ్రంధాలయంలో జిరాఫీ చెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయల సీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ లైబ్రేరియన్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విధ్యార్ధులు చెస్ నేర్చుకోవడం వలన చురుగ్గా ఉంటారని తెలిపారు. ఎదుటి వారిని ఓడించడానికి ఎత్తుకు పై ఎత్తు వేస్తూ మీ చెస్ ఆటను ప్రారంభించాలని తెలిపారు. గ్రంధాలయంలో వివిధ రకాల పుస్తకాలు అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉన్నాయని ప్రతి ఆదివారం గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలను చదివి నీ భవిష్యత్తును చక్కగా దిద్దుకోవాలని తెలిపారు. ఆ తరువాత జిరాఫీ చెస్ పోటీ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 52మంది విధ్యార్ధులతో పాటు చెస్ అకాడమీ కోచ్ నాగార్జున రెడ్డి, రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ లైబ్రేరియన్ గంగాధర్ రెడ్డి, ఆర్టీపిపి ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి, జెవివి కన్వీనర్ చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

మదనపల్లిలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు లక్ష విరాళం

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళాన్ని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషాకి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమదనపల్లిలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు విరాళాన్ని ప్రకటించిన ఆర్జే వెంకటేష్ ధన్యవాదాలు తెలియజేశారు. చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసి వచ్చే రెండు నెలలు లోపల ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉంటుందని అప్పుడు ఆయన చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేస్తామని తెలిపారు. అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ మదనపల్లెలో ఎన్టీఆర్ పూర్తిస్థాయి విగ్రహం లేకపోవుట చాలా బాధనిపించిందన్నారు. మదనపల్లి మున్సిపాలిటీలో వైసిపి ఆదిత్యంలో ఉన్న శాసనసభ్యులు చొరవ తీసుకుని అందర్నీ ఒప్పించి విగ్రహ ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేయించారని అందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ అనుజ రెడ్డికి, వైస్ చైర్మన్ జింక చలపతికి,వార్డుకౌన్సిలర్‌కు అందరికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదెల విద్యాసాగర్, గంగారపు రాందాస్ చౌదరి, నాదెళ్ల రమేష్, శివకృష్ణ, ఉదయ్ కుమార్, వేణుగోపాల్,నిమ్మనపల్లి మండల పార్టీ అధ్యక్షులు రమణ, సర్పంచ్ రమణ,మల్లప్ప, లక్ష్మన్న,చినబాబు, రాజన్న,సుజాత పాల్గొన్నారు.

భావన టౌన్షిప్ అక్రమాలను వెలికి తీయండి

ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి డిమాండ్



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టిడిపి అధికారం లోకి వస్తే, భావన టౌన్షిప్ అక్రమాలను వెలికి తీస్తారని, ప్రభుత్వ స్థలాలను, ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకుండే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఆశించిన రీతిలో టిడిపి తరఫున అఖండ మెజారిటీతో గెలిచిన మీరు, భావన టౌన్షిప్ అక్రమాలను వెలికితీయాలని, దానిపై సమగ్రమైన విచారణ జరిపించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డిని, కడప బిల్డప్ దగ్గరలోని వారి కార్యాలయంలో తన ప్రతినిధి బృందంతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామయ్య ఆర్ సి పి చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్, రైతు నాయకులు ప్రతాప్ రెడ్డి, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కిరువైపులా పెరిగిన చెట్లు పట్టించుకోని ఆర్అండ్‌బి -సిపిఐ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : నంది పల్లె నుండి బ్రహ్మంగారి మఠం వెళ్లే రహదారిలో కంపచెట్లు అడ్డంగా పెరిగి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తుందని సిపిఐ నాయకులు పెద్దులపల్లి ప్రభాకర్ తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠం భక్తులు ఎక్కువగా వచ్చే నంది పల్లె నుండి బ్రహ్మం గారిమఠం రహదారి లో తుమ్మలపల్లి నుంచి గుండాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డు కనపడకపోవడంతో తుమ్మలపల్లె నుండి మలిగుడిపాడు వరకు మలుపులు ఎక్కువగా ఉండడం యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉందని దీని పై అధికారులు పరిశీలించి చెట్లు తొలగించాలని ఆయన కోరారు. ఎక్కువగా మలుపులు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని యాక్సిడెంట్ కూడా జరిగే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు చెట్లు తొలగించి ప్రమాదాలు జరగకుండా వాహన దారులను కాపాడాలని ఆయన కోరారు.

నీటి కుంటలను తలపిస్తున్న జాతీయ రహదారి

అవస్థలు పడుతున్న ప్రజలు వాహనదారులు

పట్టించుకోని హైవే, టోల్ ప్లాజా అధికారులు

విశాలాంధ్ర-చెన్నూరు : కడప - కర్నూలు జాతీయ రహదారిలో చెన్నూరు కొత్త రోడ్డుపై నీళ్లు నిలిచి నీటి కుంటలు తలపిస్తోంది. జాతీయ రహదారి నిర్మాణం చేపట్టి సుమారు పది సంవత్సరాల పైబడినప్పటికీ ఇప్పటికీ పనులు అసంపూర్తిగా ఉండటంతో చిన్నపాటి వర్షాలు వచ్చినప్పటికీ జాతీయ రహదారి నీటి కుంటలా మారింది. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ జాతీయ రహదారిపై ఇలా వర్షపు నీరు నిలవడంతో అటు వాహనదారులు, ఇటు పాదచారులు అవస్థలకు గురవుతున్నారు. భారీ వాహనాల వేగానికి వర్షపు నీరు ద్విచక్ర వాహనదారులపై పాదచారులపై పడుతున్నడంతో ఆ మార్గాన వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేగాక జాతీయ రహదారి వెంబడి ఉన్న దుకాణాలలోకి కొనుగోలు చేసేందుకు వినియోగ దారులు వచ్చేందుకు వీలు లేకుండా నీరు నిల్వ ఉండడంతో వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చిరు వ్యాపారాలు, దుకాణ దారులు వాపోతున్నారు. రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో ఆటోలు జాతీయ రహదారి మధ్యలో నిలుపుతుండడంతో ప్రమా దాలు జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని స్థానికులు చెబుతున్నారు. టోల్ వసూలు పై ఉన్న శ్రద్ధ రహదారి పర్యవేక్షణ పై లేదని వాహన దారులు ఆరోపిస్తున్నారు. రహదారిపై మౌలిక వసతులు కల్పించి వాహనదారులకు భద్రత కల్పించడంలో తీవ్ర జాప్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు పెదవి విరుస్తున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా మురికి కాలువలు ఏర్పాటు చేసినట్లయితే వర్షపు నీరు నిల్వ ఉండకుండా పోయేందుకు అవకాశం ఉంటుందని పలువురు కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులైన దృష్టి సారించి చెన్నూరులో అసంపూర్తిగ నిలిచిపోయిన జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం

విశాలాంధ్ర - బద్వేలు: బద్వేలు మున్సిపాలిటీలోని గాంధీ నగర్‌లో నివాసం ఉండే వై.యస్.ఆర్.సి.పి నాయకుడు సోషియల్ ఆక్టివిస్ట్,జగనన్న వీరాభిమాని అయినటువంటి బత్తల పల్లి శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులను పోలీసులు అక్రమంగా వేధిస్తున్నారని తెలుసుకొని ఆదివారం ఉదయం వారి గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా దాసరి సుధ పరామర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనివాసులురెడ్డి ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్ళాడని కానీ పోలీసులు అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి ఆడవారిని భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు.భయపడాల్సిన అవసరం లేదని మీకు ఏ సమస్య వచ్చినా మేము అండగా ఉంటామన్నారు.మీ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని మీకు ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తేవాలని వారికి మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి,సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,పుత్తా శ్రీరాములు,కేశవ రెడ్డి,మౌలాలి,స్థానిక కౌన్సిలర్ ఓబుల్ రెడ్డి,సుబ్బరాజు,జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొమరీ గంగి రెడ్డి,నాయకులు నాగసుబ్బారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నాటి గ్రంధాలయ ఉద్యమ నేతల కృషి నేటి గ్రంధాలయాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆనాటి గ్రంధాలయ ఉద్యమ నేతలైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, రంగనాధన్, పాతూరు నాగభూషణం వంటి వారి కృషి ఫలితమే నేటి గ్రంధాలయాలు అని జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయంలో గ్రంధాలయ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ అయ్యంకి, గాడిచర్ల వారు దేశమంతా గ్రంధాలయాల స్థాపన చేసి గ్రంధాలయ సర్వస్యం పత్రిక నడపడమే కాకుండా గ్రంధాలయ శిక్షణ తరగతులను ఏర్పాటుచేశారని వయోజన విద్యకు పాటుపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాష్టర్ రాజశేఖర్ రాజు, రిటైర్డ్ వైమానిక దళ ఇంజనీర్ వెంకటకొండయ్య, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, రవిబాబు , శ్రీనివాసుల రెడ్డి, విధ్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయ డైరెక్టర్ నాగరాజుకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వాల్మీకి కుల బోయ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి అందుకున్న నల్లబోతుల నాగరాజుకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరద మాటాల్డఉతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతవాల్మీకి కుల బోయ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నాగరాజును ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యదక్షత గల నాగరాజు పార్టీ కార్యక్రమాలకు అన్ని వేళలా హాజరై పార్టీ బలోపేతానికి కృషి చేశారని, డైరెక్టర్ స్థాయి నుంచి మరికొన్ని పదువులు పొందాలని ఆకాంక్షించారు.

గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర- మైదుకూరు : మైదుకూరు శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శాఖా గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ ఉద్యమ నాయకులను గురించి స్మరించుకున్నట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 20 మంది పాఠకులు హాజరయ్యారు అని తెలియజేశారు.

వైభవంగా శ్రీ పోతుకొండ్రాయుడి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు గ్రామంలో ఆదివారం శ్రీ పోతుకొండ్రాయుడి విగ్రహప్రతిష్ట వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి హాజరయ్యారు. వేదమంత్రాల మధ్య శాస్త్రృత్తంగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

136 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-సుండుపల్లె :ముడుంపాడు పంచాయతీ కురవపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని వైసీపీ మండల కన్వీనర్ రామ స్వామి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు, ముడుంపాడు పంచాయతీలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు,ఈ ఉచిత వైద్య శిబిరానికి రమాదేవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎంతో అనుభవం కలిగిన వైద్యులతో ప్రజలు ఆరోగ్య సమస్యలతో వచ్చిన 136 మందికి వైద్య పరీక్షలు అందించినట్లు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

నారా రామమూర్తి నాయుడు మృతికి అశ్రునివాళి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సీఎంచంద్రబాబు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యనమల మదనమోహన్, దండే శ్రీను, హేమంత్, మక్బూల్, ముక్తార్ అహ్మద్, గంట వెంకట కృష్ణయ్య, ఏ టు జెడ్ విశ్వం, మల్లి, ఓబులేసు,అలీ, రియాజ్, డీలర్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

కడప అమీన్ పీర్ దర్గాను సందర్శించిన వైసీపీ నేత నిసార్ అహ్మద్

విశాలాంధ్ర–మదనపల్లె : పవిత్రత, ఆధ్యాత్మిక చింతనకు కేంద్రమైన కడప అమీన్ పీర్ పెద్ద దర్గాను మదనపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి నిసార్ అహ్మద్ శనివారం రాత్రి సందర్శించారు. ఉరుసు ఉత్సవంలో పాల్గొని చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కడప అమీన్ పీర్ దర్గా సందర్శన ఆధ్యాత్మిక చింతనకు ప్రసిద్ధి అన్నారు. ఈ నెల 16 నుంచి 21 వరకు జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సామాన్య ప్రజలతో పాటు రాజకీయ నాయకులు, సినీ తారలు, క్రీడాకారులు ఇలా అన్ని రంగాల కు చెందిన వారు దర్గాను సందర్శించడం విశేషం అన్నారు. కుల, మత, భాష, ప్రాంతం అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలు దర్గాను సందర్శించడాన్నిఅదృష్టంగా భావిస్తారన్నారు. అనంతరం మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, ప్రముఖ గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ తో కలిసి చాదర్ అందించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర – రాజంపేట: మనిషి ఎదుగుదల కు సమ తుల్య మైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వెల్నెస్ కోచ్ తుపాకుల సురేష్ బాబు అన్నారు. తనుష్ న్యూట్రిషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాజంపేట మండల కేంద్రం లోని బోయినపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉచిత వెల్నెస్ సర్వే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి నిద్రలేచినప్పటి నుండి సాయంత్రం పడుకునేంతవరకు ఉరుకులు, పరుగులు జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యంపై దృష్టి పెట్టకపోవడంతో అనేక రకాల సమస్యలతో ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఊబకాయం సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కల్పించారు. ఈ సర్వేలో భాగంగా విద్యార్థులు, బోయినపల్లి గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానం, సమతుల్య ఆహారం గురించి అవగాహన కల్పించడంతో ఈ కార్యక్రమానికి భారీ స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో శాంత కుమారి, విజయ్ చంద్ర, సుధాకర్ వంటి వెల్నెస్ కోర్సులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర– పులివెందుల: స్థానిక శిల్పారామం లో ఆదివారం పరిపాలనాధి కారి సుధాకర్, సిబ్బంది ఆధ్వర్యం లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది, డి.మల్లా రెడ్డి, కె.మోహన్ రెడ్డి, శ్రీ లక్ష్మీ ఫైనాన్స్, కియేటివ్ శ్రీగంధం ఫాంలాండ్స్ వారి సౌజన్యంతో మాస్టర్ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకులు చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ సూర్య పాల్గొన్నారు.

మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గాలిచంద్రచే

ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని హోచిమిన్ భవన్ లో రెండవ రోజు ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ మాజీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ప్రతినిధుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పెచ్చరిల్లి పోతున్నాయని, వాటిని పాలక ప్రభుత్వాల పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని ఇవాళ జిల్లాలో యోగివేమన యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో విసి నియామకం మొదలుకొని, విద్యార్థుల మౌలిక వస్తువుల వరకు, అడుగడుగునా అధికారా అనుయాయులు రాజ్యమేలుతున్న దని, అందువల్ల యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిధుల కోసం ప్రధానంగా విద్యార్థుల హక్కుల కోసం పోరాటం మరింత ముందుకు తీసుకొని పోవాలని, అలాగే ఆర్కిటెక్ యూనివర్సిటీ అక్రమ నియామకాలపై, పులివెందుల మెడికల్ కళాశాల సీట్ల కేటాయింపు పై ప్రభుత్వ వైఖరి సరైనది కాదని అదేవిధంగా ఫార్మసీ కళాశాలల నిలువు దోపిడీ, ఇంజనీరింగ్, పాలిటెక్నికల్, ఐటిఐ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ వసతి గృహాల సొంతభవనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. శివశంకర్, జి. వలరాజు, బి. తేజ, లీలాకృష్ణ, పీటర్, వెంకట్ రెడ్డి, అరుణ్, చంద్ర, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒకరు వైకుంఠం.. మరొకరు కైలాసం చూపిస్తున్నారు

టిడిపి, వైసీపీల తీరుపై తులసిరెడ్డి ఆగ్రహం

విశాలాంధ్ర–పులివెందుల: ఒకరు వైకుంఠం .. మరొకరు కైలాసం చూపిస్తున్నారంటూ టిడిపి, వైసీపీల తీరుపై ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఆగ్రహించారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సూపర్6 హామీలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయన్నారు. బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. తల్లికి వందనం హామీకి రు12600 కోట్లు కావలసి వుండగారు5387 కోట్లు మాత్రమే కేటాయింపు. అన్నదాత సుఖీభవ పథకానికి రు10717 కోట్లు కావలసివుండగా రు 4500 కోట్లు మాత్రమే కేటాయింపు చేశారన్నారు. ఆడబిడ్డ నిధి క్రింద రు 32400 కోట్లు కావలసి వుండగా కేటాయింపులు సున్నా. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి కేటాయింపులు లేవన్నారు. బీసీ/యస్సీ/ఎస్టీ/మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ పథకానికి రు8160 కోట్లు కావలసి వుండగా కేటా యింపులు లేవని తెలిపారు. అప్పుల్లో ఆల్ టైం రికార్డు.ఈ ఆర్థిక సంవత్సరంలో రు91443 కోట్లు అప్పు చేస్తుందట. పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి ,ఆ పార్టీకి చెందిన మిగతా ఎమ్మెల్యేలు అంబ్లీకి పోకపోవడం గర్హనీయమని, అసెంబ్లీకి వెళ్లనప్పుడు ఎమ్మెల్యే పవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశం లో లింగాల నాయకులు శంకర్ రెడ్డి, పులివెం దుల మండల నాయకులు జయచంద్రారెడ్డి, నాగరాజు, తొండూరు మండల నాయకులు వినోద్ రెడ్డి, వేముల నాయకులు వెంకటేష్, మహేంద్ర, సింహాద్రిపురం నాయకు లు అమరనాథ్ రెడ్డి, వేంపల్లి నాయకులు రాజు,ఉత్తన్న, మాస్,ఐచర్ శ్రమణ,వినయ్, సాయి,చక్రాయపేట నాయకులు రాజారెడ్డి,గణేష్ తదితరులు పాలుగొన్నారు

అనంతపురం గంగమ్మతల్లి ఆలయంలో కొటేషన్స్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మతల్లి దేవస్థానంకు నాణ్యమైన 20 ఫ్యాన్లు, 100 వాట్స్ ఎల్.ఈ.డి. బల్బులు 10, 150 వాట్స్ ఎల్.ఈ.డి. బల్బులు 6, 200 వాట్స్ ఎల్.ఈ.డి. బల్బులు 6, 50 వాట్స్ ఎల్.ఈ.డి. బల్బులు 5, అలాగే 180 గేజ్ వైర్ కాయిల్ తీగ, బిగించే కూలీలతో కలుపుకొని కొటేషన్స్‌ని ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి గల వారు 5 రోజుల లోపల కొటేషన్స్‌ని సమర్పించవలసినదిగా ఆయన కోరారు.

యువత స్వయం కృషితో ముందుకు రావాలి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ప్రస్తుతం కడప నగరం అభివృద్ధి కి అడుగులు వేస్తోందని, ఇందుకు నిదర్శనమని కడప ఎమ్మెల్యే మాధవి అన్నారు. కడప నగరం మరియపురం మైన్ రోడ్డు లో మేక్ ఇంటీరియర్ డిజైనర్ ను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువకులు మేక్ అనే ఇంటీరియర్ డిజైన్ ను పేరుతో విజయ వర్మ,రాజేష్,అజారుద్దీన్ లు కంపెనీ స్థాపించడమేన న్నారు.దీంతో కడప నియోజకవర్గం లో ప్రజలందరికీ దగ్గరవుతూ అడ్వాన్స్ టెక్నాలజీ తోముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. యువత స్వయం కృషితో ముందు కు వస్తున్నారు.ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి కోసం పాటుపడేలా చేస్తున్నారన్నారు.దానికి శుభసూచి కంగానే కడపలో ప్రారంభించిన మేక్ కంపెనీ అన్నారు.ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ ఇన్చార్జ్ భాస్కర్ వర్మ, టీడీపీ నాయుకులు పందిటి డేవిడ్, నగర నాయకులు, ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాదయాత్ర అయ్యప్పలకు అల్పాహార వితరణ

విశాలాంధ్ర– నందలూరు : హైదరాబాదు నుండి శబరిమలకు సుదూర పాదయాత్ర చేస్తూ వెళుతున్న అయ్యప్ప మాల ధారణ భక్త బృందం ఆదివారం నందలూరుకు చేరుకున్న సందర్భంగా మన్నెం దేవి, స్పెషల్ పోలీస్ ఎస్ఐ మన్నెం రామమోహన్ అయ్యప్ప భక్త బృందం వారికి అల్పాహార వితరణ చేయటం జరిగింది అంతే కాకుండా మార్గమధ్యంలో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి ఈగ మధుసూదన్ రెడ్డి మందులను అందజేయటం జరిగింది.

చాతుర్మాస్య వ్రతం విశిష్టమైంది

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : నిరంతర సాధనకు ఉపకరించే వ్రతం చాతుర్మాస్య వ్రతం అని ఈ వ్రతం ధర్మంలో ప్రవర్తించే వ్రతం శ్రద్ధతో నియమంగా దీక్షతో చేసే కర్మానుష్ఠానమే వ్రతంఅని నాలుగు మాసాల సమాహారం చాతుర్మాస్యం అని అన్నారు. చాపాడు వెంకట సుబ్బారెడ్డి తితిదే ప్రోగ్రాం అసిస్టెంట్ జీపిబాబు పర్యవేక్షణలో తితిదే మనగుడి కార్తికమాస వారోత్సవాలలో భాగంగా మలగింపు రోజు చాతుర్మాస వ్రతం ప్రభావ నిరూపణ అంశంపై ఆయన ప్రసంగించారు. ముగింపు కార్యక్రమంలో ఈశ్వరీదేవి మఠం పీఠాధిపతి శ్రీ వీర శివకుమార స్వామి పాల్గొని భక్తులకు ఆశీస్సులు అందించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలు,భక్తులు చైతన్య వంతులై ధర్మచింతనత భక్తి భావనతా తమ జీవితం ధన్యం చేసుకోవాలని ఆశీస్సులందించారు. ఈ కార్యక్రమం లో చెన్నారెడ్డి,రామిరెడ్డి, పెంచల్ రెడ్డి, నాగిరెడ్డి, ఉమాపతి, భాస్కరరెడ్డి, సురేష్,శేషయ్య, నారాయణ స్వామి భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం **విలేకరులు కావలెను**

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటి, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444